# 25. "రాజుకోడి"...

మతపిచ్చి తలకెక్కితే కళ్ళకేదీ కనబడదు మత మౌఢ్యం మారణహోమాన్ని సృష్టిస్తుంది. మత కలహాల్లో రక్తం ఏరులై పారుతుంది.. మనిషి ప్రాణాలకు విలువే ఉండదు మతమౌఢ్యం తలకెక్కిన వాళ్ళమధ్య కలహాలను సంప్రదింపులతో మాన్పించడం సాధ్యంకాదు. మతంకంటె మనిషి ముఖ్యమని, మానవత్వం గొప్పదని తెలుసుకోకుండా, మతాల పేరుమీద జరిగే మానవహోమం ఆగడానికి కీలకం తెలుసుకోకుండా—మతాల పేర్లమీద కొట్లాడే దేశాల మధ్య సయోధ్య కూర్చడానికి వృధా ప్రయత్నం చేసే స్వచ్ఛంద సంస్థల నాయకుల్లా చెట్టు దగ్గరికెళ్ళాడు రాంబాబు. చెట్టెక్కి—శవాన్ని భుజంపై వేసుకొని చెట్టు దిగి శ్మశానం దిక్కు గబగబా నడుస్తున్న రాంబాబుతో శవంలోని భేతాళుడు

"ఓ మనిషీ! నీ పీక్కుపోయిన ముఖం, వయసును మించిన ముసలితనం చూస్తుంటే నువ్వో విధివంచితుడిలా కనబడుతున్నావు.. నీ యీ ప్రయత్నానికి కారణమేంటో చెప్పు...." అన్నాడు.,

'విధి సంగతి నాకు తెలియదు, కాని నేను మానవ వంచితుడ్ని బడి పంతుల్ని., అట్లని కొందరన్నట్టుగా బ్రతకనేర్చినవాడ్ని కాను.. బక్కచిక్కినవాన్ని చాలీచాలని జీతం.. అయినా అందులోంచే కడుపు, గట్టుకొని, అన్ని కోర్కెలు అణగదొక్కుకొని పైసా-పైసా జమచేసాను పదివేలు కూడబెట్టాను.. ఆ డబ్బుతో పదేళ్ళకిత్రం పటేలు దగ్గర ఎకరంపొలం కొన్నాను- పటేలును నమ్మాను .... లోకంలోని మంచితనాన్ని నమ్మాను. పక్కా పట్టా చేయించుకోలేదు.. డబ్బులిచ్చి

పటేలు తో సాదాకాయిదం రాయించుకున్నాను. ఇన్నేళ్ళుగా దాన్ని నేనే సాగు చేసుకుంటున్నాను.. ఈ రోజు పటేలా భూమి తనదేనంటున్నాడు దేవుడు, పెద్దలంతా బలవంతుని దిక్కే ఉంటారు కదా! ఊరి పెద్దలు పటేలునే సమర్థిస్తున్నారు.. పట్వారి, సర్పంచ్, దొర అందరూ అతని కొమ్మే కాస్తున్నారు, పత్రి కాగితం చెల్లదని, రిజిస్ట్రేషన్ చేయించుకోక పోవడం నా తప్పని నన్నే దభాయిస్తున్నారు. ఇన్నేళ్ళ నా రెక్కలకష్టం బూడిదపాలై పోతుందని ఆందోళన పడుతున్నాను ఏం చేయాలో తోచక జుట్టుపీక్కుంటున్నాను. పేదవానికోపం పెదవులకు చేటని అతన్నేం చేయలేక పోతున్నాను . అన్ని ప్రయత్నాలు విఫలంకాగా ఈ ప్రయత్నం చేస్తున్నాను,.' తనలో తాననుకొని నడుస్తున్నాడు రాంబాబు.

"మానవా! నువ్వు చెప్పకున్నా నీ ప్రయత్నం నాకు తెలియందేం కాదు నీకు త్రోవ సులభంగా గడచిపోవడానికో చిన్నకథ చెబుతాను... జాగ్రత్తగా విను...." అని కథ చెప్పసాగాడు భేతాళుడు.

పల్లెటూళ్ళో పుట్టి పెరిగి పల్లెలోనే పంతులుద్యోగం చేస్తున్నా నీకు పల్లెటూళ్ళవిషయం తెలియందికాదు వెనుకటికాలంలో ఊరి భూస్వాముల దగ్గర అచ్చుబోసిన ఆంబోతులని మదించిన కోళ్ళాగె ఉండేవి. ఆ ఆంబోతును, ఊరుమీదనే విడిచిపెట్టేవారు అదెవరిచేనుమిద్ర నా అడగడానికీ వీల్లేదు. ఎవరిచేల్లో పడి మేసినా నోరుమెదపకూడదు. ఏ దూడవెంటబడ్డా అడ్డుకునేదిలేదు. అలా అది తన ఇష్టారాజ్యంగా తిరిగేది.

ఆ అంబోతు వలెనే ఊళ్ళోసాగించుకున్నాడు ఆ ఊరి దొర. ఆ ఊరులో కన్నుపడ్డ స్త్రీ శీలం ఫలహారమయ్యేది కనబడ్డ స్త్రీ, కన్నుపడ్డ స్త్రీ నల్లా అనుభవించేవాడు అతదెంతమంది స్త్రీలననుభవించాడో అందుకు గుర్తుగా స్త్రీకో ముంత చెప్పున తన గడిలో దాచేవాడు. అలాంటి

ముంతలతో గదిలో వున్న ఓ గదే నిండింది. అదాతని రసికత్వానికి గుర్తుగా గర్వపడేవాడు అతని తర్వాత అతని కొడుకుకూడా దాదాపలాగే సాగించుకున్నాడు. కొత్తగా పుష్పవతైన ఏ స్త్రీకూడా అతని చేయిపడందే భర్తతో కాపురం చేయడానికి వేల్లేదు తనకున్న ధన మదంలో పిచ్చల విడిగా సాగించుకున్నాడు.

ఆ తర్వాత అతనికొడుకు కాలమొచ్చింది ప్రస్తుతమాతడు తండ్రంత కాకున్నా అదే పద్ధతిలో సాగించుకుంటున్నాడు. అతన్నెదిరించిన వాళ్ళకు రక్షణనేదే లేదు, స్త్రీ వ్యామోహమే కాకుండా ప్రజలపై ఎన్నో విధాలుగా అధికారం చలాయిస్తున్నాడు ఊరునాతడు మకుటంలేని మహారాజులా ఏలుకున్నాడు. అయితే ప్రజల్లో అసంతృప్తి రగులుకుంటున్నా ఎదిరించాలన్నా మౌనంగానే భరిస్తున్నారు. ఈ కాలంలోనూ అతని ఆగడాలు నిర్విఘ్నంగా కొనసాగడమే వింతగా వుంది—

కథ చెప్పడం ఆపాడు భేతాళుడు...

"జాతులన్నీ విముక్తమవుతున్న ఈ కాలంలో కూడా ఆ ఊళ్ళో అతన్నెదిరించే వాళ్ళే కరువయ్యారా....?

అతని ఆగడాలలా కొనసాగాల్సిందేనా...,

ఈ ప్రశ్నలకు జవాబులు తెలిసీ చెప్పకపోయావో నీ ఉన్న ఉద్యోగం కూడా పోయేలా శపిస్తాను....? అని ఆగాడు భేతాళుడు.

'ఈసారికూడా నాకు తెలిసిన విషయాల గూర్చే చెప్పి సమాధానాలు చెప్పించి మాయంకావాలని చూస్తున్నాడీ భేతాళుడు... అయినా చెప్పక తప్పుతుందా. అదీపోతే బ్రతకడం చాలాకష్ట' తనలోతాననుకొని జవాబులు చెప్పసాగాడు రాంబాబు

"ఈ వ్యవస్థను చూస్తుంటే చిన్న కథ మాప్రాంతంలో వాడుకలో వున్నది జ్ఞాపకం వస్తుంది, చిన్నప్పుడు పిల్లలమంతా రాజుకోడి

అటని ఆడుకునేవాళ్ళం మందిలోంచి ఒకరు కొక్కొరోకో అని
వారు. మిగతావాళ్ళలో ఒకరు ఎవరికోడివని అడిగేవారు. రాజుకోడిన
జవాబిచ్చేది. అయితే ఎందుకొచ్చినవని అడిగేవారు. ధాన్యం బుక్కడాని
కని జవాబిచ్చేది. ఎవ్వరివని అడిగేవారు రాజుకోడిగా నటించే
ఎవ్వరి పేరు చెబితే వాళ్ళు అవుటన్నమాట. అంటే రాజుకోడి త
మున్న వాళ్ళ ధాన్యాన్ని బుక్కేహక్కు ఉందన్నమాట దానికి అడ్డ
లేదన్నమాట. డబ్బు, అధికారం ఉన్నవాళ్ళు ఈ కథలోని రాజుకోడి
నడిపించుకుంటున్నారీ వ్యవస్థలో. అందుకే ఆ దొరకుటుంబానిక
సాగుతుంది.

కాలగమనంలో అనేక మార్పులొస్తున్నాయి. బానిసలుగా బ్రతి
జనమే ఎదురు తిరుగుతున్నారు. ఇప్పటికీ ఆ గ్రామంలో అలాంటి
తే ఉందంటే నమ్మశక్యంగాకుండానే వుంది. అదీ తెలంగాణా
మీరు చెప్పిన కథలోని దొరల్లా సాగించుకున్న దొరలు ప్రజల
హానికి గురై తోకలు ముడిచారు కొందరైతే ఊళ్ళేవదలి వెళ్ళి
ఎప్పటికైనా ప్రజాకంటకులకు ఎదురుదెబ్బ తప్పదు ఏదో ఓ
ఊరిజనం కూడా అతని ఆగడాలకు అడ్డుకట్టవేస్తారు. ఎంత
ప్రజలు చైతన్యవంతులైతే వాళ్ళముందు ఎంత నియంతల ఆట
సాగవు...?

రాంబాబుకు మౌనభంగం కాగానే శవంతో సహా మాయమై
చెట్టెక్కి కూర్చున్నాడు భేతాళుడు....

[ జీవగడ్డ ఏప్రిల్ 4, 1987 ]

—★—